వినతి.. విరక్తి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వెల్లువెత్తిన అర్జీలు
- అధికారుల అలసత్వంతో ఆవేదన చెందుతున్న బాధితులు
- పింఛన్ కోసం ప్రదక్షిణలు చేస్తున్న అభాగ్యులు
- కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించిన కలెక్టర్, జేసీ

ఫించన్ ఇప్పించండి.. భూ ఆక్రమణను అడ్డుకోండి.. ఉపాధి కల్పించి ఆదుకోండి.. బెదిరింపుల నుంచి కాపాడండి.. దివ్యాంగుడిని కనికరించండి.. అంటూ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌కు వినతులు వెల్లువెత్తుతున్నాయి. అయితే అధికారుల అలసత్వంతో అర్జీదారులు ప్రతి వారం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో సమస్యల నుంచి గట్టెక్కించండి మహాప్రభో అంటూ వేడుకోవాల్సిన దుస్థితి దాపురించిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్పందన కరువై దిక్కుతోచక కొట్టుమిట్టాడుతున్నామని వాపోతున్నారు. చివరకు వినతులు సమర్పించడంపై విరక్తి కలుగుతోందని స్పష్టం చేస్తున్నారు.

చిత్తూరు కలెక్టరేట్ : ఒకవైపు క్షేత్రస్థాయి అధికారుల బాధ్యతారాహిత్యం.. మరోవైపు పేదరికం, దీనికి తోడు శారీరక వైకల్యం.. ఇవీ సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వెలుగుచూసిన ప్రధాన సమస్యలు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, డీఆర్ఓ మోహన్ కుమార్ అర్జీలు స్వీకరించారు. దశాబ్దాలుగా అనుభవిస్తున్న భూములను నకిలీ పత్రాలు సృష్టిస్తూ, దివ్యాంగుల ఇళ్లను కూల్చేందుకు యత్నిస్తున్నా కింది స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదంటూ బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. పలుమార్లు వినతులు అందించినా ప్రయోజనం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

అలసత్వం వహిస్తే సహించం

పీజీఆర్ఎస్ (గ్రీవెన్స్)లో వచ్చే వినతులను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని సూచించారు. ప్రతి అర్జీదారుడితో మాట్లాడి సమస్యను సమగ్రంగా అర్థం చేసుకోవాలని చెప్పారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. భూ సమస్యలకు సంబంధించి వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కౌంటర్ అఫిడవిట్లను ఆలస్యం చేయకుండా వెంటనే దాఖలు చేయాలని ఆదేశించారు.

జాగ్రత్తలు తప్పనిసరి

జిల్లాలో కోవిడ్ వ్యాప్తి చెందకుండా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే కోవిడ్‌ను అరికట్టవచ్చని స్పష్టం చేశారు. జ్వరం,దగ్గు, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉన్నవారిని వెంటనే సమీప ప్రభుత్వాస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ఆర్ డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ పుల్లారెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమస్యలను విన్నవిస్తున్న అర్జీదారులు

అన్యాయం చేస్తున్నారు

మాకు 1995లో ఇంటి స్థలం మంజూరైంది. మా గ్రామానికే చెందిన రామయ్య అనే వ్యక్తి ఆక్రమించుకుని బోరు సైతం వేసేశాడు. వీఆర్ఓ విచారణ చేపట్టి మాకు అనుకూలంగానే నివేదిక ఇచ్చారు. తర్వాత ఏం జరిగిందో తెలియదు. మాకు వ్యతిరేకంగా నివేదికను మార్చి అన్యాయం చేస్తున్నారు. మా స్థలం రక్షించి, మాకు అప్పగించండి.

– దేవన్, కట్టుకిందపల్లె, గంగాధరనెల్లూరు మండలం

ఎమ్మెల్యే పర్యటనలో ప్రోటోకాల్ రగడ!

– కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వైఎస్సార్‌సీపీ నేతలు

నిండిగుంటలో ప్రోటోకాల్‌కు విరుద్ధంగా శిలాఫలకం

పెద్దపంజాణి : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం పెద్దపంజాణి మండలంలో మొదలైన మొదటిరోజే ప్రోటోకాల్ రగడ తలెత్తింది. మాడి, శివాడి, నిడిగుంట, అమ్మరాజుపల్లి, బొమ్మరాజుపల్లె పంచాయతీల్లో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పర్యటిస్తూ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేపట్టారు. అయితే శిలాఫలకాల్లో ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం, భరత్ పేర్లు మరిచారు. టీడీపీ నేతల పేర్లను గౌరవ అతిథులుగా ముద్రించారు. అలాగే ఎంపీపీ ఎన్.రెడ్డెప్ప పేరును శిలాఫలకంలో కింద పెట్టి మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి పేరును పైన పెట్టారు. ప్రస్తుత జెడ్పీటీసీ సభ్యులు సుష్మాకీర్తి పేరును టీడీపీ నేతల కింద ముద్రించారు. ఎంపీపీ ఎన్.రెడ్డెప్పను ఎస్.రెడ్డెప్పగా పేర్కొన్నారు. ఈ క్రమంలో తప్పిదాలకు కారణమైన ఎంపీడీఓ, ప్రోటోకాల్ అధికారిపై వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి సోమవారం ఫోన్ ద్వారా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై వివరణ కోరేందుకు ఎంపీడీఓ బాలాజీకి ఫోన్ చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న అనూష

చిత్తూరు రూరల్ (కాణిపాకం): లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, అలాంటి చర్యల కు పాల్పడితే స్కాన్ సెంటర్లను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పీసీపీఎన్‌డీటీ ఇన్‌చార్జి డాక్టర్ అనూష హెచ్చరించారు. సోమవారం చిత్తూరు నగరంలోని నవీన్, బాబు, పీవీసీ స్కాన్ సెంటర్లను తనిఖీ చేశారు. నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సమర్పించారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేసే కేంద్రాల నిర్వాహకులకు జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు.

క్లుప్తంగా

పోలీసు గ్రీవెన్స్‌కు 52 వినతులు

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ తుషార్ డూడీ

చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరంలోని ఏఆర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)కు 52 వినతులు అందాయి. ఎస్పీ తుషార్ డూడీ ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. వీటిలో కుటుంబ తగాదాలు, వేధింపులు, మోసాలు, ఇంటి తగాదాలు, భూ తగాదాలు, లావాదేవీలకు సంబంధించిన సమస్యలున్నాయి. ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోపు సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పలు ఫిర్యాదులపై అప్పటికప్పుడే వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆయా స్టేషన్ హౌస్ అధికారులతో మాట్లాడారు. అలాగే చిత్తూరు నాన్‌కేడర్ ఎస్పీ రాజశేఖర రాజు, ఏఎస్పీ షాను, చిత్తూరు డీఎస్పీ వెంకట నారా యణ సైతం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

'వందనం' అందలేదని ఫిర్యాదు

పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న శివయ్య

పుత్తూరు : ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం కింద రూ.13 వేల చొప్పున మీ బ్యాంకు ఖాతాలో జమ అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఊదరగొడుతున్నారు. అయితే వాస్తవానికి అర్హులైన ఎందరో తల్లులకు ఎగనామం పెడుతున్నారన్నది అక్షర సత్యం. సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఓ దళిత దివ్యాంగుడు రెండేళ్లుగా తమ కుటుంబానికి తల్లికి వందనం పథకం అందలేదని ఫిర్యాదు చేయడమే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. వివరాలు.. పుత్తూరు మున్సిపాలిటీ 13 వార్డు నందిమంగళం దళితవాడకు చెందిన కె.శివయ్య, జయలక్ష్మి దంపతుల పిల్లలైన కె.పావని 10వ తరగతి, కె.తనుశ్రీ 8వ తరగతి పుత్తూరులోని శేషసాయి హైస్కూల్‌లో చదువుతున్నారు. అలాగే కె.మోక్షిత శ్రీచైతన్య స్కూల్‌లో 5వ తరగతి చదువుతోంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ ఒడి పథకం ద్వారా పెద్ద కుమార్తె పావని పేరిట ఏటా రూ.14 వేలు వారి ఖాతాలో జమైంది. అయితే 2024 జూన్‌లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2025-26 విద్యా సంవత్సరానికి గానీ, ప్రస్తుత 2026-27 విద్యా సంవత్సరానికి గానీ ముగ్గురు పిల్లల్లో ఒక్కరికి కూడా తల్లికి వందనం పథకం అందలేదు. దీనిపై సమగ్రంగా విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని శివయ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

కిడ్నాప్ కేసులో నిందితుడి అరెస్టు

నిందితుడిన అరెస్టు చూపుతున్న పోలీసులు

తనకల్లు : కిడ్నాప్ కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు సత్యసాయి జిల్లా తనకల్లు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు. వివరాలు... చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం జెట్టిపల్లెకు చెందిన గల్లా హేమచంద్ర మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి 2019లో గందోడివారిపల్లెకు చెందిన నరేష్, నైనాను కిడ్నాప్ చేసి రూ.3 లక్షలు డిమాండ్ చేశాడు. దీంతో కేసు నమోదుచేసి విచారణ చేపట్టిన పోలీసులు అప్పట్లోనే ఇద్దరిని అరెస్టుచేశారు. గల్లా హేమచంద్ర పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఇటీవల గల్లా హేమచంద్ర చిత్తూరు-తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నట్లు పక్కా సమాచారం అందుకున్న ఎస్ఐ తన సిబ్బందిని పంపి నిందితుడిని అరెస్టు చేశారు. సోమవారం కదిరి కోర్టులో హాజరుపరచగా నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారు.

ఆదుకోండి

నాకు 85 శాతం వైకల్యం ఉంది. అయినప్పటికీ పింఛన్ మొత్తం పెంచడం లేదు. నడవలేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులు ఉన్నారు. వీరికి నేనే ఆధారం. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న రూ.6వేల పింఛన్ వైద్యానికి, జీవనానికి సరిపోవడం లేదు. మా దయనీయ స్థితిని పరిగణనలోకి తీసుకుని పింఛన్ నగదు పెంచి ఆదుకోండి.

– వరలక్ష్మి, కలగటూరు, గంగవరం మండలం

కాపాడండి

చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి ఎస్సీ హాస్టల్‌లోనే పెరిగా. 2022లో దృష్టి వైకల్యం కలిగిన లారేష్‌ను వివాహం చేసుకున్నా. ప్రస్తుతం కూలి పనులు చేసుకుంటూ ఇద్దరు చిన్న పిల్లలను పోషించుకోవడం భారంగా మారింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉంది. మా పోషణకు నాకు కానీ, నా భర్తకు కానీ ఏదైనా ఉపాధి అవకాశం కల్పించి మమ్మల్ని కాపాడండి.

– సావిత్రి, ఏఎల్‌పురం, గుడిపాల మండలం.

బెదిరిస్తున్నారు

నేను దివ్యాంగుడిని. మా కుటుంబానికి 25 సెంట్ల పట్టా భూమి ఉంది. తరతరాలుగా సాగు చేసుకుంటున్నాం. అయితే వీఆర్ఓ తప్పుడు పత్రాలు సృష్టించి ఇతరుల పేరుతో మా భూమిని నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారు. చివరకు మా ఇంటిని కూల్చివేసేందుకు యత్నిస్తున్నారు. మాకు న్యాయం చేయండి.

– వినాయకం, సాలివీధి, తవణంపల్లె

పలహారం.. 'కృష్ణాపురం'

ఇటుకల తయారీకి అక్రమంగా తలించి డంప్ చేసిన మట్టి

జలాశయంలోనే ఇసుక జల్లిస్తున్న అక్రమార్కులు

- టీడీపీ నేతలకు కామధేనువుగా కృష్ణాపురం జలాశయం
- ఇసుక, మట్టిని దోచేస్తున్న అక్రమార్కులు
- ప్రశ్నించిన వారిపై యథేచ్ఛగా దాడులు
- పూర్తిగా సహకరిస్తున్న అధికారులు

కార్వేటినగరం: గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో సుమారు 6,700 ఎకరాలకు సాగునీరు అందించే కృష్ణాపురం జలాశయం ఇప్పుడు టీడీపీ నేతకు ఆదాయ వనరుగా మారింది. గతంలో అన్నదాతలకు అండగా నిలిచిన జలాశయాన్ని చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక, మట్టి దోపిడీకి అడ్డాగా మార్చేశారు. అధికార బలంతో దందా సాగిస్తూ రూ.కోట్లు పోగేసుకుంటున్నారు.

పగలు తోడేస్తూ.. రాత్రి తరలిస్తూ..

జలాశయానికి రెండు వైపులా అటవీ ప్రాంతం ఉండటంతో టీడీపీ నేతల అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. వేల ట్రక్కుల ఇసుక, మట్టిని తోడేసి, సమీపంలో డంప్ చేసుకుంటున్నారు. చీకటి పడగానే టిప్పర్ల ద్వారా సరిహద్దులు దాటించి తమిళనాడుకు తరలించి జేబులు నింపుకుంటున్నారు. జలాశయం మట్టిని వినియోగించుకునేందుకు ప్రత్యేకంగా ఇటుక బట్టీలను కూడా ఏర్పాటు చేశారని స్థానికులు మండిపడుతున్నారు. కళ్లెదుట దోపిడీ సాగుతున్నప్పటికీ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మమూళ్ల మత్తులో జోగుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే అక్రమార్కులకు పూర్తి సహకారం అందిస్తున్నారని స్పష్టం చేస్తున్నారు. దీనిపై ప్రశ్నిస్తే టీడీపీ నేతలు దాడులకు దిగుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే వెంటనే అక్రమార్కులకు సమాచారం అందించేస్తున్నారని, తర్వాత తమకు బెదిరింపులు తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు.

హైకోర్టును ఆశ్రయిస్తాం

నా 50 ఏళ్ల రాజకీయ అనుభవంలో ఎన్నడూ ఇంతటి ఘోరమైన దోపిడీని చూడలేదు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాకే జీడీనెల్లూరులో ప్రకృతి సంపదను కొల్లగొట్టేస్తున్నారు. అధికారుల అండతోనే ఈ దందా సాగుతోంది. ఇలాగే వదిలేస్తే జలాశయం కొట్టుకుపోయే ప్రమాదముంది. జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించకపోతే రైతుల పక్షాన హైకోర్టును ఆశ్రయిస్తాం. ఈ అరాచకాలను జగనన్న దృష్టికి తీసుకెళ్లి పోరాడుతాం.

– నారాయణస్వామి, మాజీ డిప్యూటీ సీఎం

చిత్తూరులో పోలీసుల తనిఖీలు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం రాత్రి పోలీసులు తనిఖీలు చేపట్టారు. కొరియర్ లాజిస్టిక్స్ వ్యవస్థల ద్వారా ఏవైనా అనుమానాస్పద వస్తువులు తరలిస్తున్నారు అనే అంశంగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. కొరియర్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తనిఖీల్లో వన్ టౌన్ సీఐ చిన్న పెద్దయ్య ఉన్నారు.

వరసిద్ధుని సేవలో సుమన్

సుమన్‌కు జ్ఞాపిక అందిస్తున్న అధికారులు

కాణిపాకం : కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారిని సినీ నటుడు సుమన్ సోమ వారం సేవించుకున్నారు. ఆలయ ఏఈఓ రవీంద్రబాబు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం సుమన్ మాట్లాడుతూ ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి తిరుపతి, విజయవాడ, అరకు ప్రాంతాలు అనుకూలమని స్పష్టం చేశారు. విజయవాడలో డబ్బింగ్, రీరికార్డింగ్ స్టూడియోలు, చెన్నైకి సమీపంఉన్న తిరుపతి పరిసరాల్లో షూటింగ్ ఫ్లోర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అరకును ఊటీ తరహాలో తీర్చిదిద్దితే మంచి షూటింగ్ స్పాట్‌గా మారుతుందన్నారు. అలాగే చిన్న సినిమాలకు ప్రభుత్వ లొకేషన్లలో ఉచితంగా అనుమతులు ఇవ్వాల ని కోరారు. సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

ప్రధానితో చిత్తూరు యువతి సంభాషణ

ప్రధాని మోదీతో సంభాషిస్తున్న భవ్యశ్రీ

చిత్తూరు కలెక్టరేట్ : మై భారత్ చిత్తూరు ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ కేంద్రం నుంచి పలువురు వలంటీర్లు 'వికసిత్ వైబ్రెంట్ విలేజ్' కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నారు.వీ సందర్భంగా ఎంపిక చేసిన ఐదు రాష్ట్రాల 'మై భారత్' వలంటీర్లతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో సంభాషించారు. ఈ క్రమంలో రాష్ట్రం తరపున ప్రధానితో జిల్లాకు చెందిన భవ్యశ్రీ మాట్లాడారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ యువత దేశాభివృద్ధిలో భాగస్వాములై, తమ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో ఎంపికై ప్రధానితో మాట్లాడిన భవ్యశ్రీకి అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నేతలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గుంటూరు మై భారత్ శాఖ నోడల్ ఆఫీసర్ సుమంత్ కుమార్, తిరుపతి సెట్విన్ మేనేజర్ మోహన్ కుమార్, మై భారత్ జిల్లా అధికారి బి. ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

WANTED
GYM TRAINER
(Part Time & Full time)
జిమ్ ట్రైనర్స్ వెంటనే కావలెను
Cont: Tirupati
79893 36630
83338 51296

దూసుకొచ్చిన మృత్యువు

విధి వక్రించింది.. టెంపో రూపంలో మృత్యువు దూసుకొచ్చింది.. రెప్పపాటులో ముగ్గురి ప్రాణాలు తీసేసింది.. జాతీయ రహదారి రక్తంతో తడిసిపోయింది.. క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం విషాదంలో మునిగిపోయింది. శాంతిపురం మండలం కడపల్లె వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికుల హృదయాలను కలచివేసింది.

బైకును, ట్యాంకరును ఢీకొన్న తర్వాత ఆగిన టెంపో

- రక్తమోడిన రహదారి
- చిన్నారితో సహా ముగ్గురి మృతి
- శాంతిపురం మండలంలో ఘటన

శాంతిపురం : కుప్పం – పలమనేరు జాతీయ రహదారిలో శాంతిపురం మండలం కడపల్లె వద్ద జరిగిన ప్రమాదం స్థానికులను ఉలికిపాటుకు గురిచేసింది. కుప్పం వైపునకు వేగంగా వెళుతున్న టెంపో ఒక్క సారిగా అదుపుతప్పి ఎదురుగా వస్తున్న బైకును ఢీకొని ఇద్దరిని బలి తీసుకుంది. ఈ ప్రమాదంలో బీరనకుప్పం(శివపురం) గ్రామానికి చెందిన సుందరప్ప, మునివెంకటమ్మ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. అక్కడితో ఆగని టెంపో రోడ్డు పక్కన ట్యాంకర్ నుంచి ఇంటి అవసరాల కోసం నీరు పడుతున్న వారిపైకి దూసుకుపోయింది. దీంతో కడపల్లెకు చెందిన కనగవల్లి(20), అక్షయ(22), నందిని(14),లక్ష్మి(15), సాత్విక్(5) తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాత్విక్ మృతి చెందాడు. క్షణాల్లో జరిగిన దారుణంతో కడపల్లెలో ఒక్క సారిగా రోదనలు మిన్నంటాయి. మృతి చెందిన చిన్నారి సాత్విక్ స్వస్థలం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం కాగా, తన తల్లి దీపతో కలిసి అమ్మమ్మ ఇంటి వచ్చారు. ఈ ప్రమాదానికి కారణమైన టెంపో డ్రైవర్ కుప్పస్వామి స్వల్ప గాయాలతో కుప్పం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాద కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్థిరీకృత ఆస్తుల రికవరీ బ్రాంచి, డోర్ నెం. 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, కెఫేసి మాడలోన, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008. ఎస్.టి.ఆర్.జిల్లా.
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. నవీన్ కుమార్ (ఎఫ్ మేనేజర్), మొబైల్ నెం. 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007
ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకువారు తనవద్ద చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకోవడానికి దిగువ తెలిపిన రుణగ్రస్తుల ఆస్తి/ఆస్తుల బహిరంగ వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఏలా ఉన్నది ఉన్నట్టు ఉన్నట్టు ఉదాసీ" మరియు "ఉన్నది ఏమున్నట్లో అదే పద్ధతి పై విక్రయించబడుతుందని పాఠక ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నిబంధనలు దిగువ తెలుపబడినవి.
ఋణగ్రహీత : శ్రీ దేవన సుబ్రహ్మణ్యం రాజు, తండ్రి : రామచంద్రరాజు (లేటు) మరియు శ్రీ దేవన వెంకట కిరణ్ కుమార్, తండ్రి : సుబ్రహ్మణ్యం రాజు, నెం. 3-66, పాత కోర్టు ఆఫీస్ రోడ్, పీడీక పేట్, బంగారుపాళ్యం, చిత్తూరు జిల్లా. డిమాండ్ నోటీసు తేదీ : 04-10-2024. బకాయి మొత్తం: రేపు. 04-10-2021 నాటికి రూ. 28,24,392/- + తేది. 05-10-2021 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు (విధించిన జరిమానా ఉన్నట్లయితే మినహాయింపుతో)
స్థిరాస్తుల ఆస్తి వివరములు: చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం సబ్ జిల్లా, బంగారుపాళ్యం మండలం, బంగారుపాళ్యం గ్రామ పంచాయితీ, బంగారుపాళ్యం, టిడికే పేట్, 170 గ్రామపంచాయితీ గ్రామ ఖాతాలో సర్వే నెం. 6/1లో, డోర్ నెం. 4-17లో స్థలంతో కూడిన క్రింద ఇంకా సర్వే గల ఇరవై ఐదవ, కొలతలు తూర్పు నుండి పడమరకు 23 అడుగులు (లేదా) 7.15 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 14 అడుగులు (లేదా) 13.42 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 1012 చదరపు అడుగులు (లేదా) 112.14 చదరపు మీటర్లు. హద్దులు: తూర్పు: వి.చంద్రరాజు గారి ఇల్లు, పడమట: వి.సుబ్బరాజు గారి ఇల్లు, ఉత్తరం: కాళ్ల తాళాకు లిప్స్ రోడ్డుకు వెళ్ళు 4 అడుగుల దారి మరియు వి. వెంకటరమణ రాజు గారి స్థలం, దక్షిణం: పక్కి కృష్ణ సాహెబ్ గారి ఇల్లు, ప్రస్తుతం వీరి దాఖలాలో లేదు. రిజర్వ్ ధర: రూ. 31,00,000/- ధరావతు : రూ. 3,10,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-
ఇ-వేలం తేది : 17-08-2026, సమయం : ఉ॥ 11.00 నుండి సా॥ 04.00 గంటల వరకు
వేలం పూర్తి అయ్యేవరకు ప్రతి బిడ్‌కు 5 నిముల అవధితో పొడిగింపు కలదు.
ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: 28-07-2026 నుండి 16-08-2026 వరకు ఉ॥ 10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో దర్శించి చేయవలసిన లింకును క్లిక్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇతరములు, వేలం యొక్క నియమములు మొదలగు వాటి గురించి సమీక్షించు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & హెల్ప్ డెస్క్ ఫోన్ నెం. : 91-8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించగలరు. 2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వచ్చినచో స్థానిక చూపింపు బదిలీ ఛార్జీలు, స్టేజ్ వెరిఫికేషన్ మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, మెయింటెనెన్స్ ఛార్జీలు, ఏజెంట్ ఎన్నైనా కాన్సులో రారే ఛార్జీలు, నిబంధనలు. 3) ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం నిర్వహణలోని PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇఎమ్‌డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇఎమ్‌డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమయానికి వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "బిడ్"లో పాల్గొనబడుతుంది. బిడ్డింగ్ ప్రక్రియలో పది నిముషాలు సమయం మిగిలుంటే, బిడ్డర్లు చివరి నిముషంలో బిడ్డింగులు వేయకుండా తమ ప్రీ-బిడ్ ఇఎమ్‌డిను సాధ్యమైనంత త్వరగా జమ చేయకోవాలని సూచించబడినది. ఆలాగుకు పై నిబంధనలు పట్టుకోలేని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
తేది: 27-07-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా